ఎపి వీక్లీ
apweekly.com
ప్రవాసాంధ్ర

4/21/2007

## హెచ్1-బి విసాలపై అప్రమత్తం: ప్రసాద్

డల్లాస్: 'యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్' కేవలం ఒక్క రోజులో హెచ్1-బి వర్కర్స్ విసా ప్రక్రియ ముగించటం పట్ల అమెరికన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్పొరేషన్(ఎఐటిసి) కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం ఉపాధ్యక్షుడు తోటకూర ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్1-బి విసా జారీ కార్యక్రమం ప్రారంభించిన ఒకరోజు తర్వాత 2008 సంవత్సరానికి సంబంధించి 85,000 విసాల కేటాయింపు పూర్తి అయిపోయింది. అంతకుముందు ఇలాటి పరిస్థితి ఎప్పుడూ తలెత్తి ఉండలేదు. గత ఏడాది ఈ ప్రక్రియకు నెల రోజుల సమయం తీసుకుంది. యుఎస్ బ్యూరో ఆఫ్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(యుఎస్‌సిఐఎస్) సమాచారం ప్రకారం వారికి లక్షా 50వేల పైగా దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమం వల్ల అమెరికన్ కంపెనీలు విదేశీ శాస్త్రవేత్తలను, ఇంజనీర్లను, ప్రోగ్రామర్లను సుమారు ఐదేళ్లపాటు అ మెరికాలో ఉద్యోగాలకు స్పాన్సర్ చేసేందుకు వీలవుతుంది. ఈ అంశాన్ని అత్యవసర అంశంగా పరిగణించాలని, కోటాను పెంచాలని అమెరికన్ కాంగ్రెస్‌ను తోటకూర ప్రసాద్ అభ్యర్థించారు. లేదంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలకు ఇబ్బంది కలుగుతుందని, ప్రపంచపోటీలో అమెరికా తన అగ్రస్థానాన్ని కోల్పోవలసి వస్తుందని, అమెరికా ఆర్థికవ్యవస్థపై కూడా ఈ ప్రభావం పడుతుందని ఆయన తెలిపారు. అంతేగాక అమెరికన్ వర్సిటీల్లో విద్యనభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు సరైన ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడతారని చెప్పారు. ఎందుకంటే ఇప్పటికే అమెరికా హెచ్1-బి విసా పరిమితి ముగిసిపోయింది. అమెరికా సెనేట్‌లో 2007వ సంవత్సరం, ఏప్రిల్ 10న, 'సెక్యూరింగ్ నాలెడ్జ్ , ఇన్నోవేషన్ అండ్ లీడర్‌షిప్' చట్టం "స్కిల్ యాక్ట్ ఆఫ్ 2007"ను ప్రవేశపెట్టినందుకు 'ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కాకస్' కో చైర్మన్, అమెరికన్ సెనేటర్ అయిన జాన్ కార్న్‌విన్‌కు ప్రసాద్ తోటకూర కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా కార్మికమంత్రిత్వశాఖ అంచనాల ప్రకారం 2002-2012 సంవత్సరాల మధ్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్,గణితం, ఇంజనీరింగ్, భౌతికశాస్త్రాలలో సుమారు 20 లక్షల ఉదో ్యగాల ఖాళీలు ఏర్పడతాయి. సెనేటర్ కార్న్‌విన్ ప్రవేశపెట్టిన 'స్కిల్' బిల్లు ఆమోదం

పొందినట్లయితే అమెరికాలో చదువుకున్న విదేశీ విద్యార్థులు ఇక్కడే ఉద్యోగాలు పొందె ందుకు వీలవుతుంది. ఇందువల్ల ప్రపంచమార్కెట్‌లో అమెరికా అగ్రగామిగా కొనసాగె ందుకు సాధ్యపడుతుంది.

మరిన్ని వివరాలకు:

ప్రసాద్ తోటకూర

ఫోన్ 817-300-4747 ద్వారాగాని

ప్రసాద్ తోటకూర ఎట్‌ది రేట్ జిమెయిల్.కామ్ ద్వారా గాని సంప్రదించవచ్చు.